పత్రికాప్రకటన కాకినాడ, 28.6.2019.

పరిశ్రమల అనుమతికి సింగిల్ విండో విధానంలో వచ్చిన అన్ని దరఖాస్తులు పెండింగ్ లేకుండా మంజూరు చేయాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారంనాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జిల్లా కలక్టరు అధ్యక్షతన జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమీటీ సమావేశం జిరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ 35 పరిశ్రమలకు ఒక కోటి 25 లక్షల 78వేల రూ.లు సింగిల్ విండ్ విధానంలో మంజూరు చేయడం జరిగిందన్నారు. మూడు ఎమ్ఎస్ఎమ్ఇ పార్కులు వేములపల్లి, పెద్దాపురం, జెగురుపాడులో 143 పరిశ్రమల ఏర్పాటుకు స్థలాలు కేటాయించడం జరిగిందని కలక్టరు తెలిపారు. పరిశ్రమల అనుమతి కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు అప్ లోడ్ చేయడం జరుగుతుందని వచ్చిన దరఖాస్తులను డాక్యూమెంట్ ఉన్న వాటిని పరిశీలించి మంజూరు చేయాలన్నారు. అదే విధంగా రుణ మంజూరు, సబ్సిడీ పారిశ్రామిక వేత్తలకు 120 రోజుల్లో అందాలని వారికి ఎంత సొమ్ము మంజూరు చేసారు, వివరాలు కలక్టరేట్‌కు తెలియజేయాలన్నారు. అలాగే పరిశ్రమ స్థాపనలో స్వచ్ఛమైన నీటి సౌకర్యం కల్పించాలని డ్వామా పి.డి ని కలక్టర్ ఆదేశించారు. పారిశ్రామికవేత్తలకు పావలా వడ్డికి రుణాలు పవర్ రీయంబార్స్‌మెంట్ కొరకు మొత్తం జిల్లాలో ఈ స్కీమ్ లో ఎంతమంది ధరఖాస్తు చేసారు, ఎంతమందికి మంజూరు చేసారనే విరరాలు తెలియజేయాలన్నారు. పరిశ్రమ అనుమతి కొరకు వచ్చిన దరఖాస్తులు స్క్యూటీని వేరిఫికేషన్ చేసి సక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టాలని కలక్టరు సూచించారు. ఎస్.సి, ఎస్.టి ఔత్సాహిక పారిశ్రామికవేతలను ప్రోత్సహించుటకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని 20 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, పరిశ్రమల ఆవరణంలో మొక్కలు నాటుటకు చర్యలు చేపట్టాలని నాటిన ప్రతి మొక్క జీవించేలా ప్రాధాన్యత నివ్వాలన్నారు.

కడియంకు చెందిన దళిత ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కో ఆర్డినేటర్ ఎ.జార్జిబాబు మాట్లాడుతూ ఎపిఐఐసి ద్వారా పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న వారికి అవసరమున్న మేర భూములు మంజూరు చేయాలని అదే విధంగా సబ్సిడీ ప్రారిశ్రామిక వేత్తలకు అందజేయుటకు చర్యలు చేపట్టాలని కలక్టరును కోరారు. ఈ విషయమై జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి స్పందిస్తూపరిశ్రమ స్థాపనకు దరఖాస్తు చేసిన వారికి భూములు మంజూరు చేయుటకు పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని పరిశ్రమల శాఖ జిఎమ్.ఎ.వి పటేల్ ను కలక్టరు ఆదేశించారు.

రవాణా శాఖలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టరుగా పనిచేయుచున్న విఎస్‌జి తిలక్ జూన్ 30వ తేదీన పదవీ విరమణ సందర్భంగా జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి ఆయనను దుశ్శాలువతో సత్కరించారు. జెసి-2 సిహెచ్.సత్తిబాబు పూలగుచ్ఛం అందజేసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు డేవిడ్ సుందర్ కుమార్ ఇన్విరాన్‌మెంట్ ఇంజనీరు ఎ.రామారావు నాయుడు, డిపిట ఎమ్.వి.రమణ, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఛీఫ్ ఇన్‌స్పెక్టరు, ఎమ్.వి.శివకుమార్ రెడ్డి, ఎపిఐఐసి అసిస్టెంట్ జోనల్ మేనేజర్ కె.లక్ష్మి అండాళమ్మ, ఆంధ్రాబ్యాంకు ఎల్.డిఎమ్ బి.వి.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)